ప్రజాశక్తి

సోమవారం 15 ఏప్రిల్ 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు





తెనాలి అభివృద్ధికి కృషి

జనసేన అధినేత పవన్ కల్యాణ్

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి, తెనాలి రూరల్

ఎన్‌డియే ప్రభుత్వం అధికారం లోకి రాగానేతెనాలి ప్రాంతంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాత్రి తెనాలి మార్కెట్ సెంటర్ లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ తెనాలి విజయవాడ రహదారి నాలుగు నెలల్లో విస్తరిస్తామన్నారు. తెనాలిలో రైతులకు నీరందించేందుకు పంట కాలువలను సక్రమంగా నిర్వహించడం, కొల్లిపరలో మరొక యార్డు ఏర్పాటు చేస్తామన్నారు. 2004 నుంచి 2014 వరకు తెనాలి శాసనసభ్యుడిగా మనోహర్ ఎంతో అభివృద్ధి చేశారని పవన్ కళ్యాణ్ కితాబు ఇచ్చారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ సహకారంతో నాదెండ్ల మనోహర్ విజయం కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. గత ఐదేళ్లలో వైసిపి నాయకులు ప్రజలను తీవ్రంగా వేధించారని వారికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని చెప్పారు. గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను గెలిపించాలన్నారు. అనుకున్న సమయానికన్నా రెండున్నర గంటలు ఆలస్యంగా సభ ప్రారంభమైంది. సుల్తానాబాద్ నుంచి మార్కెట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కార్యకర్తలు వైసీపీ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భారీగా కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు. ర్యాలీలో మున్సిపల్ కార్మికులు పనికి సమాన వేతనం కల్పించేలా కృషి చేయాయాలని కోరుతూ తమ సమస్యను ప్లకార్డుల రూపంలో పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వచ్చారు. ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఇద్దరు నిజాయితీపరులని వారిని భారీ ఆధిక్యతతో గెలిపించాలన్నారు. నాదెండ్ల మనోహర్ ప్రసంగిస్తూ 2004 నుంచి 2014 వరకు చేసిన అభివృద్ధి తప్ప గత పదేళ్లలో నియోజకవర్గంలో ఇంకా అనేక సమస్యలు పెరిగాయన్నారు. కటెవరం నుంచి పెదరావురు వరకు నిర్మించిన రహదారిని మరింత పొడిగించాల్సిన అవసరం ఉందన్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం భవననిర్మాణ కార్మికులను ఉపాధి లేకుండా, నిరుద్యోగులకి ఉద్యోగాలు లేకుండా చేసిందన్నారు. తనకి డబ్బు మీద ఆశ లేదు, కీర్తి కాంక్షలు లేదు, స్వార్థం లేదు పవన్ కళ్యాణ్ ముందు ప్రమాణం చేసి చెప్తున్న వచ్చే 30 సంవత్సరాలు ఒక్క రూపాయి కూడా అవినీతి చేయను మీ అభిమానాన్ని అభివృద్ధి రూపంలో ఇస్తానని పెమ్మసాని తెలిపారు. వారాహిని అధిరోహించి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విజయ భేరీ మోగించారు. పార్టీ పీఏసీ ఛైర్మన్, తెనాలి శాసనసభ జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్ కూటమి గుంటూరు పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ లతో పాటు జిల్లా నాయకత్వంతో ఆంధ్రా ప్యారిస్ లో రెండున్నర గంటల పాటు వారాహి వాహనంపై నుంచి రోడ్ షో నిర్వహించారు. జనసేనానికి మద్దతుగా తెనాలి పట్టణం నుంచి రెల్లి సోదరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మద్దతు తెలిపారు. జనసేన నాయకులు బోన బోయిన శ్రీనివాస్ యాదవ్, గాదె వెంకటేశ్వరరావు, కళ్యాణం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

తెనాలి రోడ్‌షోలో పవన్ కళ్యాణ్ అభివాదం





అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ తదితరులు

విజ్ఞాన బాండాగారం అంబేద్కర్

గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాలరెడ్డి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచం మొత్తానికి ఆదర్శవంతుల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ముందు వరుసలో వుంటారని జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జేసీ జి.రాజకుమారి, డిఆర్‌ఓ పెద్ది రోజాతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో పుట్టి విద్యాపరంగా దేశ విదేశాల్లో 32 డిగ్రీలు పొందిన గొప్ప మేధావి అంబేద్కర్ అన్నారు. అప్పటి సమాజంలో అత్యంత దారుణమైన పరిస్థితుల్లో వుండి కూడా ఆయన ఒక జ్ఞాన బాండాగారంగా ఎదిగారన్నారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని ఆశయ సాధన కోసం ఆయన తన జీవితాన్ని పణంగా పెట్టి దేశానికి రాజ్యాంగాన్ని అందించి చిరస్మరణీయులు అయ్యారన్నారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిడి మధుసూదనరావు, డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ అధికారి వీరాచారి, గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ వందనం, కలక్టరేట్ లీగల్ సెల్ పర్యవేక్షకులు లక్ష్మయ్య తదితరులు ప్రసంగించారు.



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పల్నాడు జిల్లా ఎస్‌పి బిందుమాధవ్



మంగళగిరిలో ఇండియా వేదిక అభ్యర్థుల ప్రచారం

వార్త మెయిన్‌లో

బిజెపిని, దాని మిత్రులను ఓడించండి

ఇండియా వేదిక అభ్యర్థుల ప్రచారంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

రోడ్డు ప్రమాదంలో ఇంజినీరింగ్ విద్యార్థి మృతి

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్



ద్విచక్ర వాహనం అదుపుతప్పిన ఘటనలో ఇంజినీరింగ్ విద్యార్థి మృతి చెందాడు. ఈ సంఘటన సత్తెనపల్లి పట్టణ పరిధిలోని అమరావతి మేజర్ సమీపంలో శనివారం అర్ధరాత్రి జరిగింది. ఈ ప్రమాదంలో సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామానికి చెందిన మల్లాది నరేంద్ర (22) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్తెనపల్లి నుండి ద్విచక్ర వాహనం పై గుడిపూడి వెళుతుండగా మార్గమధ్యంలో అమరావతి మేజర్ సమీపంలో బైక్ అదుపుతప్పి కింద పడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. పెట్రోలింగ్ సిబ్బంది గాయపడిన యువకుడ్ని సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలిస్తుండగా మార్గమధ్యంలో నరేంద్ర మృతి చెందాడు. మృతుడు చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గుంటూరులో నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

వైసిపి నేతల నిరసన

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై రాళ్ల దాడికి వ్యతిరేకంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సిపిఎం శ్రేణులు నిరసన తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఆర్.టి.సి బస్టాండ్ వరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ తెలిపిన ఎమ్మెల్యే అభ్యర్థి నూరిఫాతిమా, ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూరిఫాతిమ మాట్లాడుతూ..సీఎం జగన్ బస్సు యాత్రకు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ప్రతిపక్షాల కుట్రలో భాగమే సీఎం జగన్ పై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి వారిలాగా సీఎం జగన్ కనుసైగా చేస్తే టిడిపి జనసేన కార్యకర్తలు ఒక్కరు కూడా రాష్ట్రంలో బయట తిరగలేరని ఆమె వెల్లడించారు. ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ.. సీఎం జగన్ కు నా ప్రతాపం చూపిస్తా అని చంద్రబాబు నాయుడు చెప్పిన కొన్ని గంటల వ్యవధిలోనే సీఎం జగన్ పై దాడి జరిగిందని ఆరోపించారు..ప్రతిపక్షాలు చేస్తున్న తాటాకు చెప్పుళ్లలకు సీఎం జగన్ భయపడే వ్యక్తి కాదని వెల్లడించారు..

సిఎఎకు వ్యతిరేకంగా పోరాటం

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

వార్త మెయిన్‌లో



మాట్లాడుతున్న చిష్తి



ఆశాలకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఆశ వర్కర్లకు వెంటనే జీతాలు చెల్లించాలనా ఆశ వర్కర్ల యూనియన్‌జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ప్రకాష్‌నగర్‌లోని సిఐటియు కార్యాలయంలో జరిగిన తాడేపల్లి మండల ఆశ వర్కర్ల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే సెల్‌ఫోన్లు పని చేయకపోవడం వల్ల విధులకు ఆటంకం ఏర్పడుతుందని చెప్పారు. దీంతో సొంతంగా ఫోన్లు కొనుగోలు చేయాలని అధికారులు ఒత్తిడి చేయడం సరికాదన్నారు. ఆశ వర్కర్లు నిర్వహిస్తున్న రికార్డు పుస్తకాలను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మినిట్స్ పుస్తకం సరఫరా అయ్యే వరకు నోట్ పుస్తకంలో రాస్తే సరిపోతుందని చెప్పిన అధికారులు ఆ పుస్తకాల కొనుగోలు కూడా ఆశాలపై భారం వేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైనా తమ పద్ధతులు మార్చుకుని సక్రమంగా పని విధానం అమలయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కె.లక్ష్మి, సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, విజయకుమారి, లక్ష్మి, విజయశ్రీ, జ్యోతి, బేబి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ పట్ల అమర్యాద ప్రవర్తన

ప్రజాశక్తి-తాడేపల్లి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పట్ల తాడేపల్లి సిఐ కల్యాణరాజు అమర్యాదగా ప్రవర్తించారని టి.నాగేంద్రబాబు తెలిపారు. ఈ ఘటనపై రాష్ట్ర డిజిపికి, జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం తాడేపల్లి పెట్రోల్ బంకు అండర్‌పాస్ వద్ద అంబేద్కర్ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. దీన్ని గమనించిన సిఐ బ్యానర్‌ను చించి కింద పడేయడంతో పాటు అంబేద్కర్ ఎవరంటూ దుర్భాషలాడినట్లు నాగేంద్రబాబు ఆరోపించారు. ఆ మేరకు ఆయనపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.



ఉచిత వైద్య శిబిరం ప్రారంభిస్తున్న న్యాయమూర్తి పి తిరుమలరావు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్

శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి దేవస్థానం నిర్వహణతో పాటు .బడుగు బలహీన వర్గాల వారికి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చేయూత నివ్వడం లాంటి కార్యక్రమాలు చేపట్టిన పాలకవర్గ సభ్యులు ప్రశంసనీయులు అని. విజయవాడ మెట్రోపాలిక్ జడ్జి పి తిరుమలరావు అన్నారు. ఆదివారం నాగులపాడు పుట్ట వద్ద పెదనందిపాడు శ్రీ లౌక్య హెల్త్ కేర్ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ప్రముఖ డాక్టర్లు ముత్తవరపు రాజ్యలక్ష్మి, చెన్నుపాటి రాధిక, గార్లపాటి శివ శ్రీకర్ , కనపర్తి మనిషా 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ చైర్మన్ సభ్యులు గొల్లపూడి సాంబశివరావు, దాసరి సత్యనారాయణ, నర్రా బాలకృష్ణ, నంగినేని సింగారావు దాసరి లక్ష్మి శివరామ ప్రసాద్ . కారుమంచి సాంబశివరావు. అశోక పాఠశాల సెక్రటరీ కరెస్పాండెంట్ పి లక్ష్మీనారాయణ పాఠశాల స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు.

వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

వేసవికాలంలో పిల్లలు, వద్దులు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ కె.శంకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం అరండల్‌పేటలో అవగాహన ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య సభలో డాక్టర్ కె.శంకర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, వాటి పరిష్కారం గురించి తెలియజేశారు. వేసవిలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ సాధ్యమైనంత బయటకు రాకుండా ఉండటమే మంచిదన్నారు. వేసవిలో ఎండలోకి వచ్చినప్పుడు శరీర ఉష్ణోగ్రత అమాంతం పెరిగి శరీరంలోని నీరు చెమట రూపంలో బయటకు వెళుతుందని, ఆ చెమట ద్వారా సోడియం, పొటాషియం వంటి లవణాలు కూడా బయటకు పోతాయన్నారు. దీని వల్ల శరీరం నీరశించి వడదెబ్బకి గురవుతారన్నారు. కావున వేసవిలో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, కాఫీలు, టీలు, ఆల్కహాల్ సేవించవద్దని చెప్పారు. అలా సేవిస్తే ఎక్కువగా మూత్ర విసర్జన సంభవించి వడదెబ్బకి గురవుతారని తెలిపారు. ఎండలోకి వెళ్లాల్సి వస్తే ముదురు రంగు బట్టలు వేయవద్దని, కాటన్ దుస్తులుగానీ, ఖద్దరు దుస్తులు వాడాలని సూచించారు. ఎండలో విధి నిర్వహణ చేసే వారు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. వడదెబ్బకి గురి అవకుండా మంచినీరు, కొబ్బరినీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ పౌడర్ కలిపిన నీళ్లు త్రాగుతూ ఉండాలన్నారు. వేసవిలో మధుమేహం రక్తపోటు, గుండెకు సంబంధించిన



మాట్లాడుతున్న డాక్టర్ శంకర్‌రెడ్డి

సమస్యలతో బాధపడేవారు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నూనెతో చేసిన ఆహార పదార్థములు తీసుకోవద్దన్నారు. అనంతరం మధుమేహం, రక్తపోటు గురించి వివరించారు. ఈ సందర్భంగా అవగాహన సభ్యులు డాక్టర్ శంకర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టి.వి.సాయిరాం, ఎన్.విద్యాధరకుమార్, వివి.రావు పాల్గొన్నారు

అంబేద్కర్ వ్యక్తి కాదు.. ఒక శక్తి : రజిని

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటే ఒక వ్యక్తికాదని.. ఒక శక్తి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు చంద్రమౌళినగర్ లోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కషి చేసిన మహనీయుడు అని ప్రశంసించారు. లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 133 వ జయంతి సందర్భంగా బహుజన మహాసభ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనతో గుంటూరు అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న బాబా అంబేద్కరి గారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు





అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి రజిని

లర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపీసీపీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ గా చేసి రిటైర్ అయిన కుదిరి భాస్కర్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బహుజన మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి జి ఆర్ భగత్ సింగ్ మాట్లాడుతూ భారతదేశంలో అత్యున్నత విలువలు కలిగి ప్రథమ దేశభక్తునిగా బౌద్ధాన్ని స్వీకరించి యావత్ మానవాళి అత్యున్నత మానవ విలువలు కలిగి జీవించే విధంగా రాజ్యాంగం రచన చేసి ప్రపంచంలోనే ప్రఖ్యాతిని సంపాదించిన గొప్ప యోధుడు అని కొనియాడారు .

నియోజకవర్గాలకు వివిప్యాట్‌ల పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు వినియోగించే ఈవీఎం యూనిట్లను మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా నియోజకవర్గాలకు పంపిణీ కార్యక్రమం ఆదివారం పూర్తి అయ్యింది.ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్ నియోజక వర్గానికి రిజర్వ్ యూనిట్లతో సహా బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల సీరియల్ నంబర్లను ఎన్నికల కమిషన్ ఈవిఎం మేనేజ్‌మెంట్ సిస్టం పోర్టల్‌లో ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అనంతరం రాజకీయ పార్టీల సమక్షంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని ఈవిఎం గోడౌన్‌ను తెరిపించి, ర్యాండమైజేషన్‌లో కేటాయించిన సీరియల్ నెంబరు ప్రకారం ఈవీఎం యూనిట్లను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం కట్టుదిట్టమైన భద్రత మధ్య సంబంధిత నియోజకవర్గ పింపిణీ సెంటర్, స్ట్రాంగ్ రూమ్‌లకు వాహనాల ద్వారా పింపించారు.జిల్లాలోని 1884 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి అసెంబ్లీ నియోజక వర్గాలకు బ్యాలెట్ యూనిట్లు 2293, కంట్రోల్ యూనిట్లు 2293, వివి ప్యాట్‌లు 2482 కేటాయించారు. అలాగే పార్లమెంట్



పోర్టల్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపడుతున్న కలెక్టర్

నియోజకవర్గానికి బ్యాలెట్ యూనిట్లు 2293, కంట్రోల్ యూనిట్లు 2293, వివి ప్యాట్‌లు 2482 కేటాయించారు. అలాగే శాసన సభ నియోజకవర్గాలకు సంబంధించి జిల్లాలో రిజ్వర్ క్రింద 684 బ్యాలెట్ యూనిట్లు , 6 కంట్రోల్ యూనిట్లు , 260 వీవీ ప్యాట్లు , పార్లమెంట్ నియోజవర్గానికి సంబంధించి 687 బ్యాలెట్ యూనిట్లు , 8 కంట్రోల్ యూనిట్లు, 282 వీవీప్యాట్లు నిల్వవున్నాయి.

జనాదరణ లేక డ్రామాలు

జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి-వినుకొండ

రాష్ట్రంలో పూర్తిగా జనాదరణ కోల్పోయిన సీఎం జగన్, ఎన్నికల సమయంలో మళ్లీ సానుభూతి డ్రామాలకు తెరలేపారని మండిపడ్డారు . తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్య క్షుడు జీవీ ఆంజనేయులు. ఎంతో నమ్మకంతో ప్రజలిచ్చిన అధికారాన్ని అయిదేళ్లుగా పిచ్చోడి చేతిలో రాయిలా మార్చి అందరికీ దూరమైన దగాకోరు నాటకాల్ని ఇప్పుడెవరు నమ్మే పరిస్థితు ల్లో కూడా ఎవరూ లేరన్నారు. విజయవాడలో జగన్‌పై రాయి, అనంతర పరిణామాలపై ఆదివారం వినుకొండలో మీడియా సమావేశం నిర్వహించారు జీవీ ఆంజనేయులు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘటన జరిగిన రెండు నిమిషాల వ్యవధిలోనే తెలుగుదేశం పార్టీ వారే దాడి చేశారని చిత్రీకరించడం దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు. పైగా రాష్ట్రంలో 4 రోజుల్లో సంచలనం జరిగే అవకాశం ఉందని వైసిపి నేత శ్రీధర్‌రెడ్డి చెప్పడం, అతడు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినట్లే జరగడం వెనక ఆంతర్యమేంటని నిలదీశారు జీవీ. ఘటన జరిగిన వెంటనే వైకాపా వాళ్లు చేతుల్లో పట్టుకున్న ప్లకార్డులు కూడా ముందే సిద్ధం చేసుకున్నారంటేనే మరింత ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ నాటకం కోసమే కరెంట్ కూడా తీసేశారన్నారు. చూస్తుంటే ఇదంతా జగన్నాటకంలో భాగంగా కనిపిస్తోందన్న జీవీ దీనికి పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. వినుకొండలో సీఎం జగన్ రోడ్‌షోలో కనీసం 3వేలమంది లేక బస్సు దిగకుండా, నోరువిప్పకుండా వెళ్లిపోయి న విషయాన్నీ ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో మంచినీటి అవసరాల కోసం కష్ణాబోర్డునీటి ని విడుదల చేస్తే దానిని తమఘనతగా ఎలా చెప్పుకుంటారని దుయ్యబట్టారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వినుకొండ శాశ్వత తాగునీటి పథకం కోసం రూ.159 కోట్లు తీసుకొచ్చానన్న జీవీ.. ఆ పథకాన్ని మూలన పడేసి బొల్లా చెరువుల వద్ద ఫోజులిస్తూ ప్రజల్ని మభ్యపెట్టి ఓట్లు దండుకో వాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీలు, ఎస్టీలు, సుగాలీలు, బీసీలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేకపోయిన బొల్లాని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వినుకొండలో ముస్లింలు అధికంగా ఉండే ప్రాంతాలతో పాటు అన్నిచోట్ల తనకు మెజార్టీ వస్తుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బొల్లా 40 వేల ఓట్ల మెజార్టీతో ఓడిపోతున్నారని.. జూన్ 4న తాను చెప్పింది నిజం కాబోతుందని జోస్యం చెప్పారు. ఇప్పటికే బొల్లా శాశ్వత మాజీ అయ్యారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శమేమే ఖాన్ పళ్ళమేసాల దాసయ్య,దాసరి కోటేశ్వరరావు,పత్తి పూర్ణచంద్రరావు,బత్తుల గోవిందరాజులు పలువురు నాయకులు పాల్గొన్నారు .

ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలో గల పట్టాభి రామస్వామి దేవస్థానంలో ఆదివారం టిడిపి ఎంపి అభ్యర్థి లావు శ్రీకష్ణదేవరాయలు టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు జనసేన నర్సరావుపేట ఇంచార్జ్ జిలానిలు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ నాగేశ్వరప్ప సుబ్బరాయుక్త రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్య వైశ్యుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ పట్టణం చుట్టు ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు బాగు చేయించి రవాణా వ్యవస్థ మెరుగు పరచడం ద్వారా వ్యాపారాలావాదేవీలకు అనుకూలంగా ఉంటుందని దానిని పునరుద్ధరించే బాధ్యత చేపడతామన్నారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి అత్తులూరి సుబ్బారావు,రాష్ట్ర కార్యదర్శి వనమా సాంబశివరావు, మాజీ కౌన్సిలర్ గట్టుపల్లి సత్యనారాయణ, కొత్తూరి హనుమంతరావు, సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు మాజేటి వెంకటేష్, రెడ్డి హరినాథ్ బాబు, గుర్రం సుబ్రహ్మణ్యం, కొతమాసు మెహర్, తాళ్లూరి సత్యనారాయణ, నగవరపు ప్రసాద్, కారంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌పై దాడిని తీవ్రంగా ఖండించిన వైసిపి నాయకులు

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నిరసనలు



ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

ముఖ్యమంత్రి జగన్ పై జరిగిన దాడికి చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లదే బాధ్యత అని వైసిపి నాయకులు అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని భూ స్థాపితం చేస్తామని మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పై దాడికి నిరసనగా నాయకులు , కార్యకర్తలతో కలసి పట్టణంలో నల్ల జెండాలు చేతబూని నిరసన ర్యాలీని చేపట్టారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపికి దమ్ముంటే ప్రజాస్వామ్యం భాద్ధంగా బ్యాలెట్‌ద్వారా జగన్ ను ఎదుర్కోవాలని అన్నారు .బాబు హింసను ప్రోత్సహిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు అంటూ హెచ్చరించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి బయలు దేరిన ర్యాలీ గడియార స్టభం వరకు సాగింది. కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ ఎన్.రాజానారాయణ , స్థానిక యర్డు చైర్మన్ పెండెం బాబురావు , పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుకా జయపాల్ , సిహేచ్ విజయభాస్కర్ రెడ్డి,సిహేచ్ సాంబ శివరావు , సహారా మౌలాలి ఉన్నారు .

ప్రజాశక్తి-వినుకొండ

సిఎంజగన్ హన్ రెడ్డి పై జరిగిన రాయి దాడిని ఖండిస్తూ వినుకొండ వైసీపీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ సీఎం పై దాడికి పాల్పడ్డ వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు షకీలా దస్తగిరి, పిఎస్ ఖాన్, చిన్నబ్బాయి, జి.కాలేశా, నాసర్‌రెడ్డి, బాషా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మాచర్ల

వైసిపి అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి జరుపుతున్న సిద్ధం బస్‌యాత్రలకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందడటంతో ఓర్చుకోలేక చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ బిజెపి నేత పురందరేశ్వరి అక్రమాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు కూటమి వర్గం ఎన్ని కుయూక్తులు పన్నినా వైసిపి విజయాన్ని ఆపలేరన్నారు. పేదలకు ఎక్కువ సంక్షేమ పథకాలను అందించిన ముఖ్యమంత్రి జగనేనని అన్నారు. సమావేశంలో కొమ్మారెడ్డి చలమారెడ్డి, పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, సాయిమార్కోండారెడ్డి, తురకా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ముఖ్యమంత్రిపై విజయవాడలో గుర్తు తెలియని చేసిన దాడిని ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సిసి కెమెరాల ద్వారా పోలీసులు నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడిని ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఖండించారని చెప్పారు. టిడిపిలో మంత్రులుగా పని చేసిన కీలక నాయకులు దాడిని స్వల్ప విషయంగా తీసుకొని విమర్శలు చేయడం సరి కాదన్నారు.

ఇటువంటి ఘటనలను పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై దాడిని నిరసిస్తూ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రం రొంపిచర్లలో అద్దంకి నార్కెట్ పల్లి జాతీయ రహదారిపై మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు కార్యకర్తలు బైఠాయించి నిరసన తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నిరసన కార్యక్రమం విరమించాలని ఎస్.ఐ కెపి రవీంద్ర కోరారు. పలువురు నాయకులను అదుపులోకి తీసుకుని స్టేషన్ బైలుపై విడుదల చేశారు.

ప్రజాశక్తి-బెల్లంకొండ

జగన్ పై హత్యాయత్నం పిరికిపందల చర్య అని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. కేవలం సీఎం జగన్ కు ప్రజల్లో ఉన్న ఆప్యాయత వల్ల వస్తున్న జనాదరణను తట్టుకోలేక ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయం చూసి విద్యుత్ లేని సమయంలో సీఎం జగన్ పై ప్రతిపక్షాలు దాడి చేయించాయన్నారు. ముఖ్యమంత్రిపై దాడి జరిగితే కనీసం సానుభూతి చూపించకుండా డ్రామాలు అంటూ మాట్లాడుతున్న టీడీపీ నేతలపై మండిపడ్డారు. అలాంటి సానుభూతి డ్రామాలు చంద్రబాబుకు అలవాటేనన్నారు. గతంలో అలిపిరిలో కూడా దాడి చేయించుకొని ముందస్తు ఎన్నికలకు వెళ్లారన్నారు. అయినా ప్రజలు చంద్రబాబు నాయుడుని తిరస్కరించారన్నారు. అందుకే ఎప్పటికప్పుడు పొత్తులతో పూట గడుపుతుంటారని విమర్శించారు. సీఎం జగన్ పై దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి తగిన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి-తాడికొండ

నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద వైసిపి నాయకులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన చేపట్టారు. నాయకులు తోకల సరోజిని ,షేక్ మందూరి హుస్సేన్, ఎం చందు రెడ్డి ,బెజ్జం సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- కారంపూడి

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజల నుండి వస్తున్న ఆదరణ ఓర్వలేకే టిడిపి, బిజెపి, జనసేన నాయకులు ఇలాంటి నీచ పనులకు పాల్పడుతున్నారని వైసీపీ నాయకులు బొమ్మన. సావిత్రి అల్లయ్య,మైనారిటీ నాయకులు షేక్. అక్బర్, దళిత నాయకుడు కొమ్ము. చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి కొత్త బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెంటర్ వద్ద మంగళగిరి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ఎమ్మెల్సీ హనుమంతరావు మాట్లాడుతూ ఈ దాడి ఉద్దేశ్వపూర్వకంగా చేశారని అన్నారు. ఇది చాలా దుర్మార్గపు చర్య అని ప్రజాస్వామ్యంలో ఇది హర్షించదగ్గది కాదని అన్నారు. ఈ దాడి ఎవరు చేసినా కూడా ఉద్దేశ్య పూర్వకంగా చేశారని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని నిందితులపై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ముఖ్యమంత్రిపై జరిగిన దాడిని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఖండించారు. ఆయన మీడియాతో మాటాడుతూ ఇలాంటి ఘటనలు చేయించడంలో చంద్రబాబు నాయుడు సిద్ధహస్తుడని అన్నారు. నాడు విజయవాడలో వంగవీటి మోహనరంగాను, జర్నలిస్ట్ దశరథ రామయ్యా ను ఎవరు హత్య చేయించారో ప్రజలకు తెలుసునని అన్నారు. వైసీపీ శ్రేణులను శాంతియుతంగా ఉండాలని కోరారు.



నూతన వయోజన విద్య కేంద్రాల ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-వినుకొండ

ఏనుగుపాలెం రోడ్డులోని ముట్లకుంట కాలనీలో న్యూ క్రియేషన్ చర్చ్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో ఎల్. ఐ. టి. లిటరసీ ఇండియా ట్రస్ట్ వారి సహకారంతో నియోజకవర్గంలోని 10 గ్రామాలలో వయోజన విద్య కేంద్రాలను ప్రారంభించేందుకు అవసరమైన బ్లాక్ బోర్డ్స్, పలకలు, పుస్తకాలు, చార్జింగ్ లైట్లు విద్యను అభ్యసించేందుకు వచ్చే వారికి అందజేశారు. ముఖ్య అతిథులుగా న్యూ క్రియేషన్ చర్చ్ మినిస్ట్రీస్ వ్యవ స్థాపకులు బిషప్ డాక్టర్. కె యోహాన్, ఎన్.సి.సిఎం. వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ కె.రత్నరాజు, 14వ వార్డు కౌన్సిలర్ మురికిపూడి జయరాజు హాజరై విద్య ప్రాముఖ్యతను స్థానిక ప్రజలకు తెలియజేశారు.

మరో సానుభూతి డ్రామాకు తెరలేపిన వైసిపి

కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్

ప్రజాశక్తి-బెల్లంకొండ

కోడికొత్త శ్రీను ..బాబాయ్ గొడ్డలి పోటు.. ఒకసారి అవకాశం ఇవ్వండి అంటూ. కల్లబొల్లి మాటలు చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ రానున్న 2024 ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడానికి హైటెక్ డ్రామాలు ఆడుతున్నాడు అనడంలో ఈ సంఘటన నిదర్శనమని పెదకూరపాడు ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అన్నారు అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలలో తనను వ్యక్తిగతంగా అంతమందిస్తున్నారని తన తండ్రిని బాబాయిని కూడా ప్రతిపక్షాలే అంత చేశాయని మీడియా సాక్షిగా బయటకు చెప్పి ఒకసారి నాకు అవకాశం ఇవ్వండి అని రాష్ట్ర ప్రజలను తన మీడియా సోషల్ మీడియా ద్వారా నమ్మించిన విషయాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన నాలుగు సంవత్సరాలుగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అమాయక ప్రజలను మోసం చేయడంతో ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం అవుతూ ఉండటంతో . అధికారంలో నుండి దిగిపోవాల్సి వస్తుందని భావనతో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి మరో హైటెక్ డ్రామ మరోసారి ప్రజల సానుభూతి పొందేందుకు సరికొత్త డ్రామాకు తెరలేపటం హాస్యస్పదంగా ఉందన్నారు . పటిష్ట భద్రత నడుమున తన సొంత సైన్యంతో పాటు రాష్ట్ర పోలీసుల భారీ భద్రతతో కలిగిన వ్యక్తికి ఇలాంటి సంఘటనలు ఎలా జరుగుతాయో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. అంతే కాకుండా సాక్షాత్తు ముఖ్యమంత్రి పర్యటిస్తున్న సందర్భంలో విజయవాడ నడిబొడ్డులో కరెంటు ఎలా పోయింది అదే సమయంలో రాయి ఎలా తగిలిందో నిజానిజాలు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి సీటు కోసం జగన్మోహన్ రెడ్డి గతంలో గడిచిన సంవత్సర కాలాలలో ఎలాంటి కార్యక్రమాలకు పాల్పడ్డాడు ప్రజలందరికీ తెలుసు అన్నారు.

అగ్నిప్రమాదాల నివారణ పై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-సత్తెనపల్లి

అగ్నిప్రమాదాల జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై రైతులకు అవగాహన కల్పించారు.అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్నిప్రమాదాల నివారణ పై అగ్నిమాపక సిబ్బంది రైతులకు ఆదివారం అవగాహన కల్పించారు.అగ్నిప్రమాదంలో అసువులు బాసిన సిబ్బంది కి అగ్నిమాపక సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు . .సత్తెనపల్లి అగ్నిమాపకకేంద్రంపరిధిలోఉన్నసత్తెనపల్లి,ముప్పాళ్ళ,రాజుపాలెం,మేడికొండూరు,పెదకూరపాడు,అమరావతి,ఫిరంగిపురం మండలాలకు చెందిన కొంతమంది రైతులను , ప్రజలకు సత్తెనపల్లి అగ్నిమాపక కేంద్రం అధికారి ఎంవీ సుబ్బారావు ,అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జరిగిన తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మన్ లు ఆర్. హుస్సేన్,ఎ.. శ్రీనివాసరావు,ఫైర్ మాన్ లు కె. శ్రీనివాసరావు, మోహన్ బాబు రమణ నాయక్ షేక్ సుభాని డ్రైవర్ ఆపరేటర్. రామకృష్ణ పాల్గొన్నారు..



అబ్బూరు లో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న డిఎస్పీ

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని సత్తెనపల్లి డిఎస్పి జి.గురున్నాధ్ బాబు విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లి మండలం అబ్బూరు, కట్టమూరు గ్రామాల్లో డిఎస్పీ ఆదివారం పర్యటించారు. ఎన్నికల నిర్వహణ ప్రవర్తనా నియమావళి పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని డిఎస్పీ హెచ్చరించారు. డిఎస్పీ వెంట సత్తెనపల్లి రూరల్ సిఐ ఎం రాజేష్ కుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.



ఉన్నవలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

ప్రజాశక్తి-యడ్లపాడు

మండలంలోని ఉన్నవలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సమాఖ్య ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లాకు చెందిన 25 జట్టులు పాల్గొన్నాయి. గ్రామంలోని ఉదయపురి కాలనీలో ఈనెల 11వ తేదీ నుంచి ఈపోటీలు కొనసాగుతున్నాయి. పగలు ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున రాత్రివేళల్లో ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో ఆయా జట్లు హెూరాహెూరీగా తలపడుతున్నాయి. దీంతో గ్రామస్తులే కాకుండా సమీప ప్రాంతాలకు చెందిన క్రీడాభిమానులు భారీగా తరలివచ్చి ఎంతో ఆసక్తిగా తిలకిస్తూ క్రీడాకారుల్ని ప్రోత్సహిస్తున్నారు. ఆయా పోటీలను ఉన్నవ గ్రామ సర్పంచ్ దంటూ సరళ, రామారావు దంపతులు పర్యవేక్షిస్తుండగా యువజన సమాఖ్య సభ్యులు దంటూ శ్రీకాంత్, కొర్నెపాటి ప్రభుదాసు, మద్దు విజయపవన్, మద్దు జాన్‌బెన్నీ, కూరాకుల వర్ధన్‌రావు నిర్వహణ బాధ్యతలు చేపట్టారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గద్దె చలమయ్య

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సత్తెనపల్లి నియోజకవర్గఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య మాట్లాడుతూ బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చేస్తారని విమర్శించారు. ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ కూడా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన, అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. జనసేన సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి బొర్రా వెంకట అప్పారావు నివాళులర్పించారు. బీసీ సంఘాల ఆధ్వర్యంలో నాయకులు అంబేద్కర్ కు నివాళులర్పించారు.



ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆర్.ఎస్.ఎస్ భావ జాలంతో మత విద్వే షాలను రెచ్చగొడుతున్న బిజెపిని ఓడించాలని సిఐటియు మండల కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఈస్ట్ పల్లెలోని శ్రీ శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుల వ్యవస్థ పోరాట సమితి, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జ రిగిన ఈ కార్యక్రమానికి వ్య వసాయ కార్మిక సంఘం చిలకలూరిపేట డివిజన్ అధ్యక్షు లు సాతులూరు లూథర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బొత్తుల యేసుదాయమ్మ, సాతులూరి ప్రకాశరావు, తియ్యగూర సుబ్బారెడ్డి, కెవిపిఎస్ పల్నాడు డివిజన్ సహాయ కార్యదర్శి ఎం విల్సన్ సాతులూరి ప్రభాకర్, సాతులూరి ప్రకాష్, సాతులూరి కృపారావు, ఎస్.కె.ఫైరోజ్ పాల్గొన్నారు

ప్రజాశక్తి-మాచర్ల



అంబేద్కర్ జయంతి సందర్భంగా పలు ప్రజాసంఘాలు నాయకులు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సిఐటియు నాయకులు మహేష్, సురేష్, వేముల వెంకట్రావ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల



పిడుగురాళ్లలోని పోలీస్ స్టేషన్ సెంటర్లో ఆదివారం అంబే ద్కర్ విగ్రహానికి ఇండియా కూటమి, వామపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ గురజాల నియోజకవర్గ అభ్యర్థి తియ్యగుర యల మందరెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అ నంతరం కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో అంబేద్కర్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి టి.శ్రీనివాసరావు ,ఎం సిపిఐ నాయకులు ఓర్చు కృష్ణ , బి. నాగేశ్వరరావు , దీకొండ వెంకటేశ్వర్లు, షేక్ బాబు ,రామకష్ణ, సోమ ప్రసాదు, జొన్నలగడ్డ యోహాను పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను స్థానిక వైసిపి కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి అంబటి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తి తోనే ముఖ్యమంత్రి రాష్టంలో సుస్థిర పాలన అందిస్తున్నారని అన్నారు. విద్య ద్వారానే రాజ్యాధికారం సాధ్యం అని చెప్పిన అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ రాష్టంలో విద్యలో నూతన ఒరవడులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని అన్నారు .అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గుంటూరు యార్డు చైర్మన్ ఎన్.రాజానారాయణ, స్థానిక యార్డు పెండెం బాబురావు సాంబశివ రావు, మౌలాలి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భారత రాజ్యాంగ నిర్మాణంలో భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పాత్ర మరువరానిదని జిల్లా కలెక్టర్ ఎల్. శివశంకర్ అన్నారు. నరసరావుపేటలోని కలెక్టరేట్ లో ఆదివారం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తి తో ప్రతి ఒక్కరు విద్యావంతులై అభివృద్ధి చెందాలన్నారు. రాజ్యాంగంలో సామాజిక న్యాయాన్ని పొందుపరిచారని, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం, ఐసిడిఎస్ పిడి ఉమా రాణి పాల్గొన్నారు.

నరసరావుపేటలోని జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ పూల మాల వేసి నివాళులర్పించారు. గడియార స్తంభం సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జిల్లా టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వంరావు,స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గల పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షులు మానం సుబ్బారావు, కార్యదర్శి పి.నాగభూషణం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయా ప్రాంతాలలో గల అంబేద్కర్ విగ్రహాల వద్ద మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్, దళిత బహుజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గోదా రమేష్ కుమార్, మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేడికొండ సదానంద బాబు, కె శ్యామ్ మోజేష్ ఇతర దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

ప్రజాశక్తి చిలకలూరిపేట

చిలకలూరిపేటలోని బ్యాంక్‌కాలనీ వద్ద ఉన్న వైసిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు నివాళులర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొల్లెద్దు చిన్న, పార్టీ నాయకులు బండారు, డి.భరత్, వాణి తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎంఆర్‌టి సెంటర్‌లో విసికె పార్టీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి , చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి వంజా జాన్ ముత్తయ్య ఆధ్వ ర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. చిలకలూరిపేట మండల పరిధిలోని దండ మూడిలో అంబేద్కర్ జయంతి నిర్వ హించారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

అంబేద్కర్ రహస్యాలు నెరవేరుస్తామని ఎమ్మెల్యే నం బూరు శంకరరావు అన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వినుకొండ

స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ పల్నాడుజిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజాసేవకు, పేదవర్గాల అభ్యున్నతికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.వినుకొండ నియోజకవర్గంలోని తెల్లబాడులో స్థానికులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహం ముందు కేక్ కట్ చేశారు.

వినుకొండలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఎస్.ఏం.వి నాయుడు, న్యాయవాదులు నివాళులర్పించారు. జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక నరసరావుపేట రోడ్డులోని అం బేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీని యర్ న్యాయవాది పీజే లూకా, ఎక్స్ ఎ.జి.పి ఎం. ప్రసాద్ న్యాయవాదులు నేలపట్ల అశోక్ బాబు, దుగ్గిపోగు విజయ్, పాల్గొన్నారు.

వినుకొండలోని వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కొడుకు గిరిబాబు పూలమాలలు వేసి ఘన నివా ళులర్పించారు. అలాగే,స్థానిక నరసరావుపేట రోడ్డు, బొల్లాపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద, కారంపూడి రోడ్డులోని ఆర్టిసి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-మాచర్ల

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి బ్రహ్మారెడ్డి టిడిపి నాయకులతో కలసి అంబేద్కర్ పార్క్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని వనికుంటలో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు భార్య గోనుగుంట్ల లీలావతి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బచ్చన బోయిన వెంకటసుబ్బయ్య, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి జగ్గారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-క్రోసూరు

క్రోసూరులో ఆంధ్రప్రదేశ్ చర్మకారుల సేవా సంఘం పెదకూరపాడు నియోజకవర్గ కన్వీనర్ చిలక భాస్కరరావు ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దనున్న అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ చర్మకారుల సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పల్నాడు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గార్లపాటి దాసు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ గుండాల ఆనంద మాదిగ మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా కో కన్వీనర్ గుండాల నగేష్, సోషల్ మీడియా కన్వీనర్ నూనె చంటి, నాయకులు. అంగలకుర్తి విజయ్, పట్టణ కన్వీనర్ నందిగం సాగర్ తదితరులు పాల్గొన్నారు. నరసరావుపేట మండలంలోని ఇక్కురులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బోరుగడ్డ బాబురావు, ఇక్కుర్రు అంబేద్కర్ యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- కారంపూడి

స్థానిక టూ టౌన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి బొమ్మిన సావిత్రి అల్లయ్య,దళిత నాయకులు కొమ్ము. చంద్రశేఖర్, కన్నమదాసు సేవా సంఘం అధ్యక్షులు మర్రి. శేషయ్య, దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ చల్లా. ప్రసాదు, మైనార్టీ నాయకులు షేక్. అక్బర్,కాలే రాంబాబు, అంతరగడ్డ.ఏసోబు, పాతూరి.రామిరెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజుపాల్ మాట్లాడారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు

ప్రజాశక్తి-యడ్లపాడు

లింగారావుపాలెంలోని ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి గ్రామ ఎస్సీ కాలనీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాల మహానాడు అధ్య క్షుడు జూపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నివాళుర్పించారు. ముందుగా మాల మహానాడు సభ్యులు గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి కాంట్రాక్టర్ లక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ నాయకుడు ఊరే మార్క్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-బెల్లంకొండ

స్థానిక నాగిరెడ్డిపాలెంలోని చర్చి వద్ద న అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. తెలుగు దేశం పార్టీ మండల కోర్ కమిటీ నాయకులు వెన్నా సీతారామరెడ్డి, నరసరావుపేట పార్లమెంటు వాణిజ్యభాగం నాయకులు వెన్న వెంకటరెడ్డి, మండల నాయకులు సత్యం, కిచ్చారెడ్డి హాజరయ్యారు.



సత్తెనపల్లిలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న మంత్రి అంబటి రాంబాబు



నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న కలెక్టర్ తదితరులు




క్రోసూరులో అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు నివాళులు



వినుకొండలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జివి ఆంజనేయులు



లింగారావుపాలెంలోని కాలనీలో..



పెదకూరపాడులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



విజయపురిసౌత్‌లో కేక్ కట్ చేస్తున్న చిత్రం

ప్రజాశక్తి-గురజాల

గురజాలలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళులర్పించారు. కౌన్సిలర్ బొల్లయ్య ,కత్తి మహేష్ బాబు. జినగా దావీదు, ఎస్.విజయకుమార్ పాల్గొన్నారు.

మతోన్మాద బిజెపి నుండి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి



కాజలో



తాడేపల్లి ప్రకాష్‌నగర్‌లో



మంగళగిరి రూరల్





పెదనందిపాడులో



ఉండవల్లిలో



తాడేపల్లి రూరల్



ప్రజాశక్తి-తాడికొండ : సిపిఎం నాయకులు చింతల భాస్కరరావు ,కే పూర్ణయ్య, బాణావతి భద్రయ్య , జోజి, సర్పంచ్ తోకల సరోజిని తదితరులు అంబేద్కర్‌విగ్రహానికి నివాళులర్పించారు.

ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



తాడేపల్లి రూరల్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

మతోన్మాద బిజెపి ముప్పు నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని సిపిఎం మంగళగిరి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి జొన్న శివశంకరరావు అన్నారు. ఆదివారం ఎంటిఎంసీ పరిధిలోని గుండిమెడ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం , ప్రజాస్వామ్యానికి మతోన్మాద బిజెపి పెనుముప్పుగా మారిందని అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా , నిరంకుశంగా పరిపాలన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో ముస్లిం మైనార్టీల పైన, క్రైస్తవుల పైన, దళితుల పైన దాడులు పెరిగాయని ఆయన అన్నారు. కార్పొరేట్ శక్తులకు, దేశ సంపాదన అప్పనంగా దోచిపెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాలని అన్నారు. రానున్న ఎన్నికలలో మతోన్మాద బిజెపి, కూటమి పార్టీలైన తెలుగుదేశం, జనసేన , రాష్ట్రంలో నిరంకుశ వైఖరితో వ్యవహరిస్తున్న వైఎస్ఆర్సిపి పార్టీలను ప్రజలు ఓడించాలన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం మండల నాయకులు పల్లె కష్ణ, గుండిమెడ సిపిఎం నాయకులు బత్తుల సంసోను, గుడివాడ సామ్యవాదం, జై నాగరాజు, సాంబయ్య దాసు తదితరులు పాల్గొన్నారు. ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ వద్ద, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి కెవిపిఎస్ జిల్లా నాయకులు నల్లపు కిషోర్ బాబు పూలమాలవేసి నివాళులర్పించారు. మెల్లంపూడిలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి గ్రామానికి చెందిన ప్రముఖ ప్రొఫెసర్ లతీఫ్ పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా లతీఫ్ మాట్లాడుతూ భారతదేశంలో అంటరానితనానికి వ్యతిరేకంగా, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాడారని అన్నారు. రాజ్యాంగ నిర్మాతగా దేశానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని ఆయన అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు కంచర్ల జేమ్స్, సిపిఎం గ్రామ కార్యదర్శి కంచర్ల సాంబశివరావు, టిడిపి గ్రామ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, శ్రీకాంత్, తేజ, సురేంద్ర, కాసిం ఖాన్ తదితరులు పాల్గొన్నారు. వడ్డేశ్వరంలో వడ్డేశ్వరం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుక సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం జిల్లా నాయకులు పి ముత్యాలరావు పూలమాలవేసి, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి ప్రసంగించారు.

ప్రజాశక్తి -మంగళగిరి రూరల్

కాజా గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, నాయకులు సింహాద్రి లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. నిడమర్రులో సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రమానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు ఎం భాగ్యరాజు ప్రసంగించారు. నూతక్కిలో అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం నాయకులు ఇండియా కూటమి అభ్యర్థి జొన్నా శివశంకరరావు భీమిరెడ్డి జానారెడ్డి తదితరులు నివాళులర్పించారు. పెదవడ్లపూడిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండా లక్ష్మీనారాయన పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-కొల్లిపర

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కొల్లిపరలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం లోసిపిఎం సీనియర్ నాయకులు ములకా శివసాంబిరెడ్డి సిఐటియు మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక, అమృత రాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి పెదనందిపాడురూరల్

పెదనందిపాడులో పాలపర్రులో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి రమేష్‌బాబు ప్రసంగించారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

అంబేద్కర్ జయంతిని తాడేపల్లిలో ఘనంగా నిర్వహించారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి, అమరారెడ్డి భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, డివి భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఉండవల్లిలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, నాయకులు వి.వెంకటేశ్వరరావు ప్రసంగించారు.ప్రకాష్‌నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ పూలమాలలు వేసి నివాళు లర్పించారు.



అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్

ట్రైనింగ్ సెంటర్‌ను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల విధులు కేటాయించబడిన పిఓ, ఏపిఓలకు 15, 16 తేదీల్లో స్థానిక ఏసీ కాలేజిలో ఏర్పాటు చేసిన ట్రైనింగ్ సెంటర్‌ను నగర కమిషనర్, గుంటూరు తూర్పునియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తిచేకూరి ఆదివారం పరిశీలించారు. అధికారులతో కలిసి సెంటర్‌ను పరిశీలించిన కమిషనర్ తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విధులు కేటాయించబడిన పిఒలు, ఏపిఒలు తప్పనిసరిగా శిక్షణకు హాజరు కావాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏ.ఆర్.ఓ వెంకటలక్ష్మి, సిటీ ప్లానర్ ప్రదీప్, డిఈఈ రమేష్‌బాబు, ఏఈ సునీల్, యస్‌యన్.ప్రసాద్, పద్మనాభరావు, శివన్నారాయణ, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు



ఇండియా వేదిక అభ్యర్థుల్ని గెలిపించండి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇండియా వేదిక అభ్యర్థులుగా పోటీ చేస్తున్న జొన్నా శివశంకరరావు, జంగాల అజయ్‌కుమార్‌లను గెలిపించాలని ఆదివారం తాడేపల్లి పట్టణంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అమరారెడ్డినగర్, ఎస్‌టి కాలనీ, మదర్ థెరిస్సా కాలనీల్లో ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా చోట్ల పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి మాట్లాడుతూ ప్రజల కోసం చట్ట సభల్లో తమ వాణిని వినిపించుకునేందుకు వామపక్ష అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గట్టిగా నిలదీయాలన్నా, సిపిఎం, సిపిఐ అభ్యర్థులను గెలపించాలని కోరారు. మతతత్వ రాజకీయాలు అనుసరిస్తున్న బిజెపి, వాటిని ప్రోత్సహిస్తున్న ఇతర పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.శ్రీనివాసరెడ్డి, డివి భాస్కరరెడ్డి, డి.యోహాన్, బి.దశరథరామిరెడ్డి, కె.వెంకటయ్య, దావీద్, కె.బాబూరావు, దర్శనపు విజయ్, కె.మేరి, ఐ.ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ఇండియా కూటమి బలపరిచిన సిపిఎం, సిపిఐ అభ్యర్థులు మంగళగిరి నియోజకవర్గ శాసనసభ సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు, సిపిఐ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి లో కాజా వెంకటేశ్వరరావు కారు షెడ్డు వద్ద నుండి ఎన్నికల విస్తత ప్రచారం నిర్వహిస్తున్నట్లు, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు వి కష్ణయ్య, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొమ్మ రెడ్డి శివ సాంబి రెడ్డి, మంగళగిరి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి ఎస్ కే సలీం, సిపిఎం తాడేపల్లి మండల నాయకులు కాట్రగడ్డ శివరామకష్ణయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజకవర్గ సిపిఐ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, సిపిఐ తాడేపల్లి మండల నాయకులు ముసునూరు సుహాస్, సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు పి ముత్యాలరావు, సిపిఎం కుంచనపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం సిపిఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనలని ఆయన పిలుపునిచ్చారు.



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ ఐలా శ్రీనివాస్

శకుంతల జనరల్, గ్యాస్ట్రో లివర్ కేర్ హాస్పిటల్
ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రస్తుత ఆధునిక యుగంలో కొత్త కొత్త ఆహార పదార్థాలకు జంక్ ఫుడ్ కు అలవాటు పడుతున్న యువత చిన్న వయసులోనే ఏదొక అనారోగ్యంతో బాధపడుతున్నారని దీనిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇంటిలోనే తయారు చేసుకునే సాంప్రదాయ వంటకాలకు న్యూట్రీషన్ ఫుడ్ కు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రముఖ గ్యాస్ , లివర్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ ఐలా శ్రీనివాస్ సూచించారు. నరసరావుపేటలోని కాసు కృష్ణారెడ్డి రహదారి మార్గంలోని శకుంతల జనరల, గ్యాస్ట్రో లివర్ కేర్ హాస్పిటల్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో నరసరావుపేట పట్టణ మొట్ట మొదటి పిజి శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ పాటిమళ్ల నరేంద్ర నాథ్ దత్తు, ప్రముఖ జనరల్, జీర్ణకోశ , లివర్ వైద్య నిపుణులు డాక్టర్ ఐలా శ్రీనివాస్ పాల్గొని మొదలైన వ్యాధులతో బాధ పడుతున్న 250 మందికి పైగా రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నోరూరించే జంక్ ఫుడ్డు వలన అనారోగ్యం గ్యాస్ ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. సాంప్రదాయ ఆహారం ద్వారా సంపూర్ణ ఆరోగ్య లభిస్తుందని, ఆరోగ్యం విషయంలో ఆహారమే కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా తక్షణమే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలన్నారు. రానున్న రోజులలో గ్రామీణ ప్రాంతాలలో ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తమ హాస్పిటల్ లో చికిత్స అందించే వ్యాధులకు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరలో మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నామని అన్నారు.



వెయ్యి హెల్మెట్లు పంపిణీ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలి, వాహ నం నెమ్మదిగా నడపాలని ప్రతి వాహనదారులకు చెబుతూ సుమారు వెయ్యి హెల్మెట్ల ను తెలుగు యువత రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి మద్దిబోయిన శివ ఆదివారం నాడు పంపిణీ చేశారు. తన కుమారుడి జయంతి సందర్భంగా వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తన కు మారుడు ప్రమాదంలో మరణిం చార ని అటు వంటి దుస్థితి ఏ తల్లి దండ్రులకు రాకూడదనే ఉద్దేశ్యంతో ఇటు వంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.

పేదకుటుం బాలకు నిత్యావసరాలు వితరణ

ప్రజాశక్తి- వినుకొండ

బ్రాహ్మణ సేవా సమితి ఆదుకొనే దిశలో భాగంగా ఆదివారం జీవి మాధవరావు ఆఫీస్ నందు పేద బ్రాహ్మణ కుటుంబములకు బియ్యం, నూతన వస్త్రాలను అందజేశారు. ఈ నెల దాతలుగా చింతలచెర్వు రాఘవేంద్ర రావు, జివి. మాధవరావు, మందడపు వెంకటేశ్వర శర్మ , ధూళిపాళ్ళ నాగేశ్వరరావు, మతుకుమల్లి మురళీధర్ , శ్రీశైల మల్లి ఖార్జున శాస్త్రి చింతలపూడి భద్రయ్య, చింతలపూడి రాజగోపాల రావు, పాలుట్ల కమలకుమారి.

ఎన్నికల పరిశీలకులకు సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లాకు నియమించిన ఎన్నికల పరిశీలకులకు అవసరమైన వసతి, రవాణా ఇతర సదుపాయాలు సక్రమంగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ శివ శంకర్ లో తేటి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఆదివారం కలెక్టరేట్ నుండి రిటర్నింగ్ అధికారులు, ఏ ఈ ఆర్ ఓ లు తది తరులతో వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ పర్సనల్ నియామకము , ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ తదితర అంశములపై సమీక్షించి తగు సలహాలు సూచనలు అందజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎల్.శివశంకర్

కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టికల్ ఆఫీసర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేట రంగస్థలి నూతన కార్యవర్గం ఏర్పాటు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఒకప్పుడు నాటక రంగం ప్రజలలో చైతన్యం నింపి దేశానికి స్వాతంత్ర్య తీసుకురావడంలో ప్రధాన భూమిక వహించిందని నరసరావుపేట రంగస్థలి గౌరవ అధ్యక్షులు కిలారు వెంకట్రావు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం స్టేషన్ రోడ్డులో గల విజయ్ రెసిడెన్సి లో ఆదివారం నరసరావుపేట రంగస్థలి నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రంగస్థలం నూతన గౌరవాధ్యక్షులు వెంకట్రావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక రంగం అభివృద్ధి చెంది టివిలు, సెల్ఫోన్లు, ఇంటర్ నెట్ సౌకర్యం రావడంతో నాటకాలు కనుమరుగైపోవడంతో దీంతో కళాకారులు ప్రదర్శనలు లేక వీధిన పడ్డారని వీరిని అందుకునేందు ప్రభుత్వం పద్య నాటక రంగానికి మళ్లీ జీవం పోయాల్సిన అవసరం ఉందన్నారు. 1980 లో స్థాపించిన నరసరావుపేట రంగస్థలి గత 44 ఏళ్లుగా నాటికలను చక్కటి క్రమశిక్షణతో నిర్వహిస్తూ వస్తుందన్నారు.

నాటక రంగానికి కొరవడిన ప్రోత్సాహం

కపలవాయి విజయ్ కుమార్
నరసరావుపేట రంగస్థలి ఫైనాన్స్ కమిటీ చైర్మన్

ప్రభుత్వ పథకాల ప్రచారాలు, ప్రజా ఆరోగ్యం పట్ల



తీసుకోవాల్సిన జాగ్రత్తలు నిత్యం సమాజంలో జరిగే అన్యాయాలు అక్రమాలపై ప్రజలను చైతన్య పరిచేందుకు నాటకాలు దోహదం చేసేవని పద్య నాటకాల ద్వారా ప్రదర్శనలు ఇస్తూ కళాకారులు వారి కుటుంబాలను పోషించుకునేవారని నాడు ఆ దిశగా ప్రభుత్వాలు కళాకారులను ప్రోత్సహించడం జరిగేదని నేడు ఆ పరిస్థితి లేదని నరసరావుపేట రంగస్థలి ఫైనాన్స్ కమిటీ చైర్మన్ కపలవాయి విజయ్ కుమార్ అన్నారు. తాను 50 ఏళ్ల రాజకీయలు చూస్తున్నానని ఇన్నేళ్లలో వైసిపి వంటి నియంత పాలన,అవినీతి ప్రభుత్వాన్ని ఇంతవరకు చూడలేదన్నారు. జూన్, జూలై నెలలలో పరిషత్ నాటికలు ఉంటాయన్నారు. అనంతరం రంగస్థలి శాశ్వత సభ్యత్వం కలిగిన ఎన్ వి.సుబ్బారావు ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన నేపథ్యంలో సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో రంగస్థలి అధ్యక్షులు షేక్ మహబూబ్ సుభాని, ఉపాధ్యక్షులు ఐ.మస్తాన్ రావు, సంయుక్త కార్యదర్శి పి. శ్రీనివాసాచార్యులు, ధూళిపాళ్ల శ్రీనివాసరావు,

'వినుకొండలో వర్తక, వ్యాపారులకు త్వరలో స్వేచ్ఛ'

ప్రజాశక్తి- వినుకొండ

నియోజవర్గంలోని వర్తక, వ్యాపార వర్గాలంతా స్వేచ్ఛగా, స్నేహపూరి వాతావరణంలో పనిచేసుకునే రోజులు త్వరలోనే రాబోతున్నాయని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్య క్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక గంగినేని కల్యాణ మండపంలో ఆదివారం జరిగిన వర్తక, వ్యాపార వర్గాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాలొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నోరు తెరిస్తే అబద్ధాలు, అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. దుకాణాలు సీజ్ చేయించడం, కేసులు పెట్టి పోలీస్‌స్టేషన్లు, జైలుకు పంపించడం లాంటి చిల్లర పనులు చేశారని ధ్వజమెత్తారు. చాలామంది అమాయకులపై కూడా తప్పుడు కేసులు పెట్టించారని మండిపడ్డారు. బంగారు దుకాణాల వ్యాపారులను ఇబ్బంది పెట్టడం, సారాయి అమ్ముతున్న వైసీపీ కార్యకర్తలను వదిలేసి నల్లబెల్లం అమ్ముతున్నారంటూ ఆర్యవైశ్యులను ఇబ్బంది పెట్టడం ఏంటని ప్రశ్నించారు. నల్లబెల్లం అమ్మే ఆర్యవైశ్యులంతా దొంగలని మాట్లాడిన బొల్లా మాటలను ఎవరూ మరిచిపోలేరన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే రోశయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం అరాచకాలతో వర్తక, వ్యాపార వర్గాలు విసిగివేసారి పోయారని త్వరలోనే చిన్నా, పెద్ద అందరు వ్యాపారులకు వేధింపుల్లేని స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని భరోసానిచ్చారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పాటు దిశగా చిరువ్యాపారులు, వాణిజ్య వర్గాలన్నీ ఏకతాటిపైకి రావాలని సూచించారు. కొత్త



ప్రభుత్వంలో వారి ఆస్తులకు పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్లాత్ మర్చంట్, చింత పండు, బెల్లం, ఫ్యాన్సీ స్టోర్స్, మెడికల్ అసోసియేషన్, ఫర్నీచర్, బులియన్ మర్చంట్, పాన్ బ్రోకర్స్, ఆయిల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ముస్లిం మైనారిటీల సంక్షేమాన్ని విస్మరించారు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



పాదయాత్రలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారం లోకి వచ్చిన తర్వాత వారి సంక్షేమాన్ని విస్మరించారని టిడిపి జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. స్థానికకాకతీయ కల్యాణ మండపంలో ముస్లిం మైనారిటీ, నూర్ భాషాల నియోజకవర్గం స్థాయి ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్, కన్నా లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. ముందుగా అబ్దుల్ కలామ్ ఆజాద్ మరియు లాల్ జాన్ బాషా చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



చెరువుకు తాగునీరు

ప్రజాశక్తి- పెదకూరపాడు

నాగార్జునసాగర్ కెనాల్ ద్వారా వచ్చే నీటిని పెదకూరపాడు చెరువును నింపటానికి పలు ట్రాక్టర్ల ద్వారా నింపే కార్యక్రమం చేపట్టారు. ఆదివారం సాగర్ నీరు పెదకూరపాడు ప్రాంతానికి చేరుకుంది. నీరు వచ్చిన వెంటనే సర్పంచ్ రాజు ఆధ్వర్యంలో చెరువులోకి నీటిని తోడే కార్యక్రమం చేపట్టారు. చెరువు నింపడానికి కషి చేస్తున్న అందుకు అధికారులను పంచాయతీని ప్రజలు అభినందిస్తున్నారు. కనీసం వారం రోజులు పాటు ఈ నింపే కార్యక్రమం కొనసాగవచ్చు.



27వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కావటి మనోహర్ నాయుడు

ఇంటింటికీ వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట నియోజకవర్గంలో మరోమారు వైసిపి జెండా ఎగరాలని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు పిలుపు నిచ్చారు. పట్టణంలోని 27వ వార్డులో సార్వత్రిక ఎన్నికల ప్రచారా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర నాయుడు ప్రతి ఇంటింటిం కి వెళ్లి ప్రజల బాగోగులు అడిగి ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి, సంక్షేమ పథకాలతో కూడి కరపత్రాలను పంపిణీ చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. 27వ వార్డు కౌన్సిలర్ అన్నపురెడ్డి శ్రీలక్ష్మీ, లహాఖాన్, ఏవీఎం సుభాని, ఏకంబరం సునీత, నాయకులు బక్షు మేస్త్రీ, ఈశ్వర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వన్నాయపాలెంలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-బెల్లంకొండ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవుతుందని పెదకూరపాడు ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అన్నారు. బెల్లంకొండ మండలం వన్నాయపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి తెలుగుదేశం మేనిఫెస్టో లో ఉన్న సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఓటరుకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని ఎంతో అవసరమని దీనిని వైసిపి నాయకులు మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేసి రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. రాష్ట్ర ప్రగతి అగోమ్యచరంగా మారిందని వారి స్వార్ధ ప్రయోజనాల కోసం వారి ఆస్తుల రెట్టింపు ధర పలికేందుకు మూడు రాజధానిలో ఏర్పాటు చేసి ప్రజలను మభ్యపెడుతూ ఐదు సంవత్సరాల పాలనలో డ్రగ్స్ ఆంధ్రప్రదేశ్‌కు మార్చిన ఘనత వైసిపి నాయకులకే దక్కుతుందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రతి ఓటర్ కళ్ళు తెరిసి అభివృద్ధి సాధించే తమ పార్టీకి వారి అమూల్యమైన ఓటు వేయాలని కోరారు.

'రాష్ట్ర భవిష్యత్ కు భరోసా'

ప్రజాశక్తి-విజయపురిసౌత్

టీడీపీ,జనసేన తోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా ఉంటుందని టీడీపీ మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీర స్వామి యాదవ్ అన్నారు. మాచర్ల మండలం విజయపురిసౌత్ లో ఆదివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రజలకు ఇవ్వనున్న భరోసా కార్యక్రమాలు గురించి వివరించి రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.


అంబేద్కర్‌కు నివాళులర్పించిన నాయకులు


ప్రజాశక్తి - ప్రత్తిపాడు

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు లోని బస్టాండ్ సెంటర్లోని అంబెద్కర్ విగ్రహానికి అ పార్టీ అభ్యర్థి కొరివి వినయ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భం గ ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా భారతదేశాన్ని సమగ్రంగా, సమైక్యంగా రూపొందించారని, భారత రాజ్యాంగ రక్షణ నేటి కర్తవ్యం అని, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం భారతదేశంలో ఇండియా కూటమి ద్వారా కాంగ్రెస్ పార్టీ రాజకీయ కార్యాచరణ రూపొందించిందన్నారు. దానిలో భాగంగా దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థుల నీ గెలిపించాలని కోరారు. ఈ పోటీ ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర నిర్మాణం కోసం ఉపయోగపడే ఎన్నికలు అని, ఈ అంబేద్కర్‌కు నివాళి అంటే ఇండియా కూటమి అభ్యర్థుల కేంద్రంలో ఎంపీలుగాను, రాష్ట్రం ఎమ్మెల్యేగా గెలిపించాలని వినయ్ కుమార్ వివరించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసరావు ప్రత్తిపాడు మండల అధ్యక్షుడు షేక్ ఖాజావలి గుంటూరు రూరల్ అధ్యక్షుడు వంకదారి వాల్మీకి శ్రీనివాసరావు, పత్తిపాడు మండల ప్రధాన కార్యదర్శి గోరిజవోలు శ్రీనివాసరావు, పెదనందిపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుడ్డ దిబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.


ప్రత్తిపాడులో


పొన్నూరులో


వడ్డేశ్వరంలో


తాడేపల్లిరూరల్

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134 వ జయంతి సందర్భంగా ఆదివారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని పొన్నూరు టౌన్ సిఐ భాస్కర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పొన్నూరు పొన్నూరు వైసిపి అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ, మద్ది పద్మజ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పొదుగుల చైతన్య పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ ఏర్పాటుచేసిన జయంతి వేడుకల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పొన్నూరు టిడిపి అసెంబ్లీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రకుమార్, అంబటి మురళీకష్ణ , మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ, అంబేద్కర్ వాదులు , జై భీమ్ సభ్యులు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

భారతదేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని టిడిపి తాడేపల్లి మండల రూరల్ అధ్యక్షులు అమరా సుబ్బారావు అన్నారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఎంటిఎంసిపరిధిలోని కుంచనపల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాలు సాధించాలంటే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని,మంగళగిరి నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి నారా లోకేష్ ని, గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీడీపీ,జనసేన తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, సామల నాగేశ్వరరావు అన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి వైఎస్ఆర్సిపి తాడేపల్లి మండల నాయకులు కత్తిక రాఘవరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అంబేద్కర్ జయంతి ఉత్సవాలు తెనాలిలో ఘనంగా నిర్వహించారు. తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తనయుడు సత్యన్నారాయణ తో కలసి స్థానిక రైల్వే స్టేషన్ వద్ద అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు మరువరానివని తెనాలి మున్సిపల్ ఛైర్పర్సన్ తాడిబోయిన రాధికారమేష్ పేర్కొన్నారు.

రాజ్యాంగ సష్టికర్తగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టి, బిసి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కషి చేశారని, అంటరానితనం, అస్పశ్యత, నిరక్షరాస్యతలను జయించి ఉన్నత చదువులను అభ్యసించిన ఏకైక వ్యక్తిగా కీర్తిపుటల్లో స్థిరచాయగా నిలిచిపోయారని ఒకటవ వార్డు కౌన్సిలర్ గెడ్డటి సురేంద్ర అన్నారు. స్థానిక హేయ్యర్ పేటలో అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం అంబెద్కర్ రచించిన జై భీమ్ పుస్తకాన్ని ఆవిష్కరించి కేక్ కట్ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో డాక్టర్ చందు సాంబశివుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరిపంచారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. వైసిపి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి అధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ౧. పెనుమాకలో టిడిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు జంగాల వెంకటేష్, కొల్లి శేషు, కళ్లం రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడికొండ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం మండలంలోని వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. తాడికొండ ఎస్సీ కాలనీ జయభారత్ కాలనీ, పోలీస్ స్టేషన్, బడేపురం గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను, రైతు సంఘం నాయకులు ,సిపిఐ వైఎస్ఆర్సిపి, తెలుగుదేశం పార్టీ ,బిజెపి పార్టీలు ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

భారతదేశంలోని గొప్ప విద్యావంతుడుగా, దేశానికి దశ , దిశ నిర్దేశించిన గొప్ప మార్గదర్శకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు అన్నారు. ఆదివారం ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పాఠశాలల్లోని పలు ఉపాధ్యాయులు పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడుతూ గొప్ప విద్యావేత్తగా , న్యాయ శాస్త్ర కోవిదుడు గా అంబేద్కర్ చేసిన దేశ సేవలు మరువలేనివని ఆయన అన్నారు. కుల నిర్మూలన కోసం, అంటరానితనాన్ని రూపుమాపేందుకు ఆయన చేసిన కషి మరువలేనిదని అన్నారు. ఉపాధ్యాయులు కాకుమాను జోజప్ప మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అంబేద్కర్ ఆశయ సాధనలో ఉన్నత విద్యను అభ్యసించి, సమాజానికి సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఆనందరావు, రామచంద్రారెడ్డి, డివి రమణమ్మ, శివకుమారి, పద్మావతి, ఉమాదేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



బోటని విభాగంలో లైబ్రరీ ప్రారంభం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బోటనీ మైక్రోబయాలజీ విభాగంలో ఆచార్య పిఎన్ రావు, డాక్టర్ డి.ఎల్. రెడ్డి సహకారంతో మ్యూజియం, హెర్బారియం ను ఏర్పాటు చేశారు. ఆదివారం ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ ప్రారంభించారు. వర్సిటీ పూర్వ విద్యార్థి విజయవాడలోని డార్విన్ ల్యాబ్ అధిపతి సహకారంతో ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని వీసి సూచించారు. అలాగే ప్రొఫెసర్ ఏఎస్ రావు స్మారక గ్రంథాలయాన్ని కూడా ప్రారంభించిన వీసి విద్యార్థులు గ్రంథాలయం ద్వారా తగు సమాచారాన్ని సేకరించుకొని వారి వారి సబ్జెక్టుల్లో జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. బోటని, మైక్రోబయాలజీ, పాథాలజీ, ఫారెస్ట్రీ రంగాలకు చెందిన అనేక రకాల వస్తువులను విద్యార్థుల సందర్శనార్థం ఉంచటం జరిగిందని విభాగాధిపతి ఆచార్య కే. మల్లికార్జున తెలిపారు. అలాగే గ్రంథాలయంలో 500 పుస్తకాలు ఉన్నాయని వీటిల్లో 200 పుస్తకాలను పూర్వ విద్యార్థులు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కే .గంగాధర్ రావు, విభాగం అధ్యాపకులు వి. ఉమామహేశ్వరరావు, అమతవల్లి, మాధవి, తిరుపతిరావు, ఖాసిం , పీఎస్ఎన్ రాజు, బాబు, నాగరాజు, విజయకుమార్, జ్యోతిరాధిత్య దాస్, నర్మదా, లిల్లీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేస్తా : ఎఆర్ఎస్ పార్టీ

ప్రజాశక్తి మంగళగిరి



రాష్ట్రంలో ఏ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా 175 సీట్లలో ఆంధ్రప్రదేశ్లో పోటీ చేస్తుందని, అందులో 11 సీట్లతో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఏ ఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు ఆదివారం రాత్రి మంగళగిరిలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో రెండే రెండు కులాల వారు అధికారం అనుభవిస్తున్నారని, బహుజనులను మోసం చేస్తున్నారని విమర్శించారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను ముఖ్యమంత్రిగా చేస్తానని తెలిపారు. నాలుగు నెలలకోసారి ముఖ్యమంత్రిని మార్చి అన్ని కులాల వారికి న్యాయం చేస్తానని తెలిపారు.

బహుజన యువసేన అసోసియేషన్ ఆవిర్భావం

ప్రజాశక్తి మంగళగిరి

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఆర్థిక రాజకీయ హక్కుల కోసం బహుజన యువసేన అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు చంద్రాచర్ల హరి తెలిపారు. మంగళగిరి నగరంలోని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బహుజన యువసేన అధ్యక్షులు హరి మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజున యువసేన ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. దేశ జనాభాలో 80 శాతం గా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు కేవలం 15 నుండి 20 శాతంగ ఉన్న వారే ఆర్థిక రాజ్యాధికారం చలామణి చేస్తున్నరన్నారు. పేద బడుగు బలహీన వర్గాలు ఐక్యంగా ఉండి ఆర్థిక రాజకీయ సామాజికంగా హక్కులు సాధించుకోవడానికి యువసేన పనిచేస్తుందన్నారు. ఏపీలో అవకాశం ఉన్న మేరకు మా అభ్యర్థులను యువసేన పోటీలో పెడుతుంది అన్నారు. రాయలసీమలో అనంతపూర్‌లో తాను పోటీ చేస్తానని వెల్లడించారు. యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వై నాగశేషు మాట్లాడుతూ పేదలకు ఎక్కడ అన్యాయం జరిగిన మా యువసేన ముందుండి పరిష్కరిస్తామన్నారు. ఈ మీడియా సమావేశంలో తిరుపతమ్మ , మేఘనాథ్ శ్రీనాథ్ , తదితరులు పాల్గొన్నారు.



చేబ్రోలు మండలంలో మురళీకృష్ణ ప్రచారం

ప్రజాశక్తి-చేబ్రోలు

పొన్నూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ ఆదివారం మండలం లోని చెరువులోపాలెం మరియు కొత్త రెడ్డిపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తొలుత చెరువులో పాలెం గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాలకు పూలమానులు వేసి, పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కొత్త రెడ్డిపాలెం బొడ్డురాయి సెంటర్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం లో గ్రామ మహిళలు మురళీకృష్ణ కు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు చేసిన సంక్షేమ మరియు అభివృద్ధి గురించి ప్రతి ఇంటికి తిరిగి వివరించారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తు మీద వేసి గెలిపించాలని అయన కోరారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల రథసారథి కుకిలికింద కిరణ్, ఎంపీటీసీ ఎం ఆదాం రాష్ట్ర మహిళ వైఎస్ఆర్సిపి నాయకురాలు గుంటూరు శ్రీరెడ్డి రైతు సాధికార నాయకులు బచ్చు అప్పిరెడ్డి తదితరులున్నారు.

పొన్నూరులో ధూళిపాళ్ల ప్రచారం

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

పట్టణంలోని 28 ,29 వ వార్డులలో ఆదివారం కూటమి బలపరిచిన టిడిపి పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర ప్రచారం నిర్వహించారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ 6 లోని



సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచారు. మహిళలకు, యువతకు ప్రజలకు తెలియజేస్తూ, వార్డులోని ప్రజల సమస్యలను ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, పొన్నూరు జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయులు బాబు వార్డులోని సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. సైడ్ డ్రైన్లు సరిగా లేక మురుగు నీరు రోడ్డు మీదకి వస్తుందని, రోడ్డుమీద నడవడానికి మేము చాలా ఇబ్బందులు పడుతున్నామని, త్వరగా సైడ్ డ్రైన్లు ఏర్పాటు చేయాలని వార్డు ప్రజలు కోరారు. రోడ్లు సరిగా లేక నడవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని రోడ్లు నిర్మించాలని కోరారు.


పురస్కారం అందజేస్తున్న ప్రసూన, పాపినేని, పెనుగొండ తదితరులు

చరణ్‌కు చంద్రశేఖరరావు సాహిత్య పురస్కారం

ప్రజాశక్తి-గుంటూరు

దళితతత్వము, సామాజిక స్పృహ, వర్గదృక్పథం కలగలిసిన సాహితీవేత్త డాక్టర్ వి.చంద్రశేఖరరావు విమర్శలు, ప్రశంసలకు అతీతంగా స్నేహభావంతో తన జీవిత ప్రయాణాన్ని కడదాకా కొనసాగించారని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పేర్కొన్నారు. స్థానిక బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో డాక్టర్ వి.చంద్రశేఖరరావు 2024 సాహిత్య పురస్కారాన్ని యువ కథకుడు, కేరాఫ్ బావర్చి కథ సంపుటి రచయిత చరణ్ పరిమికి డాక్టర్ బి.ప్రసూన శాలువా, జ్ఞాపిక, నగదు పురస్కారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ శివశంకర్ మాట్లాడుతూ వామపక్ష, దళిత ఉద్యమాల చీలికలను, వైఫల్యాలను విషాద వేదనగా తన రచనలలో అంతర్లీనంగా డాక్టర్ చంద్రశేఖరరావు చిత్రించారన్నారు. సామాజిక పరిణామాలను సమయస్ఫూర్తితో, సమకాలీనంగా కథల్లోకి తీసుకువచ్చిన ఏకైక రచయిత డాక్టర్ చంద్రశేఖరరావు అని సాహితీవేత్త వాసిరెడ్డి నవీన్ అభివర్ణించారు. సభకు అధ్యక్షత వహించిన అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దళితతత్వము, సామాజిక స్పృహ వర్గ దక్పథం కలగలిపిన వచన కథకుడిగా చంద్రశేఖరరావును సాహిత్య లోకం గుర్తుంచుకుంటున్నారు. ఆయన సాహిత్యం ఒక ప్రయోగశాలగా రచనలకు మార్గదర్శకంగా ఉంటుందని వివరించారు. అనువాద రచయిత కందిమళ్ల శివప్రసాద్ మాట్లాడుతూ సినిమా రంగంలోని హిపోక్రసీని అత్యంత ప్రతిభావంతంగా కథల్లోకి తీసుకొచ్చిన రచయితగా వస్తు శిల్పాల సమ్మేళనంలో భవిష్యత్తు పట్ల ఒక ఆశావాహ దక్పథం కలిగించిన కథకుడిగా చంద్రశేఖర రావు ఖ్యాతి గడిచారన్నారు. సాహితీవేత్త కాట్రగడ్డ దయానంద్ కార్యక్రమాన్ని పర్యవేక్షించగా, డాక్టర్ ఎస్.స్రవంతి, డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, నల్లూరి రుక్మిణి, డాక్టర్ వి.నాగరాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి నగర్‌లో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్‌రోడ్డు, ప్రగతి నగర్‌లోని పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మంచి నీటి చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర ఉపాధ్యక్షులు కె.నళినీకాంత్ మాట్లాడుతూ గత నాలుగు, ఐదు సంవత్సరాల నుండి ప్రగతి నగర్ లో ఉచిత మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేస్తూ పాదచారులు, వాహనదారుల దాహార్తి తీర్చటానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం ఎండలు విపరీతంగా ఉండటం వలన ఇది మరింత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తొలుత అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పట్రా దావీద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాకు మాను నాగేశ్వరరావు, జి.బాబు, ఎస్.కె మస్తాన్‌వలి, రాగి వెంకటేశ్వరరావు, ఎస్.కె.ఫాతిమా, ఓబు లేశ్వరి, జి.మరియదాసు, సి.హెచ్.పవన్, సుర్జిత్, సిఐటియు నాయకులు కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


చలివేంద్రం ప్రారంభంలో పాల్గొన్న కె నళినికాంత్ తదితర నాయకులు

తెలుగు సంవత్సరం కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు :తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని రాష్ట్ర శిల్పారామం ఆర్ట్, క్రాఫ్ట్, కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ముద్రించిన తెలుగు సంవత్సరాది క్యాలెండర్‌ను ఆదివారం జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాల్ రెడ్డి కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, డిఆర్ఓ పెద్దిరోజా, సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదనరావు, డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ అధికారి వీరాచారి, గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ వందనం, జిల్లా ఫారెస్ట్ అధికారి మహబూబ్‌బాషా, చేనేత అసిస్టెంట్ డైరెక్టర్ వనజా, శిల్పారామం పరిపాలనాధికారి శ్రీనివాసరెడ్డి, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ విజయలక్ష్మీ, ఎస్.ఈ కార్పొరేషన్ ఈడి ప్రేమ కుమారి తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

మొసలి శివమ్మకు ఘన నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ :మహిళా సంఘం నాయకురాలు, సిపిఎం సీనియర్ నాయకులు మొసలి పకీరయ్యా భార్య మొసలి శివమ్మ ప్రథమ వర్ధంతి ఆత్మకూరులో ఆదివారం నిర్వహించారు. శివమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, ఇండియా కూటమి ఎంఎల్‌ఏ అభ్యర్థి జొన్నా శివ శంకర్, ఎంపి అభ్యర్థి జంగాల అజయ్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, డి.వెంకట రెడ్డి, చిన్ని తిరుపతయ్య, మొసలి పకీరయ్య పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న పాశం రామారావు, జంగాల అజయ్‌కుమార్, జొన్నా శివశంకరరావు తదితరులు

రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పలు సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.
(ప్రజాశక్తి-గుంటూరు)

సుందరయ్య నగర్‌లో..

స్థానిక 41వ వార్డులోని సుందరయ్య నగర్‌లో సిపియం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. కెవిపిఎస్ నాయకులు గోనె లూథర్‌పాల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అంబేద్కర్ జీవితం, ఆయన రాసిన రాజ్యాంగానికి కేంద్రం ఏవిధంగా తూట్లు పొడుస్తుంది తదితర విషయాలపై ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో సిపియం సీనియర్ నాయకులు షేక్.మస్తాన్‌వలి, నాయకులు కె.ఆంజనేయులు, నాయుడు పద్మ, యం.అచ్యుత్‌కుమారి, పి.అశోక్, ఎన్.సత్యనారాయణ, చింతల కోటేశ్వరరావు, మాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ భవన్‌లో.. : స్థానిక పొన్నూరు రోడ్డులోని విద్యుత్ భవన్‌లో ఎపిఎస్ఇబి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ కారక్రమంలో ఎపిసిపిడిసిఎల్ జిల్లా ఎస్ఎఒ పి.రామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.ఎస్.రాజేంద్రపసాద్, సత్యనారాయణ, వి.నాగేశ్వరచారి, రఫీ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



డిఇఒ కార్యాలయంలో..

స్తానిక డిఇఒ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డిఇఒ అంబేద్కర్ గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో ఉర్దూ డిఐ ఖాసిం, కార్యాలయ పర్యవేక్షకులు ఎస్.బాలాజీ, సీనియర్ హెచ్.ఎం.తిరుమలేష్, శ్రీనివాసరావు, రమణ, మణికుమార్ పాల్గొన్నారు.



ఆర్‌విఆర్ అండ్ జెసి కాలేజిలో.. :చౌడవరంలోని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాజ్యాంగ నిర్మాణంలో ప్రధానపాత్ర పోషించిన అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం అని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



బార్ అసోసియేషన్ కార్యాలయంలో..

గుంటూరు బార్ అసోసియేషన్‌లో 133వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎపి హైకోర్టు జస్టిస్ వి.రాధాకృష్ణ కృపాసాగర్ పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఆయన చూపిన మార్గంలో కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్థసారధి, బార్ అసోసియేసన్ అధ్యక్షులు కాసు వెంకటరెడ్డి, బార్ కౌన్సిల్ సభ్యులు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, బార్ అసోసియేషన్ ట్రెజరర్ దేవదాసు, కార్యవర్గ సభ్యులు జాన్సీ తదితరులు పాల్గొన్నారు.




ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు నివాళి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా స్థానిక లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రస్తుత పరిస్థితుల్లో పరిరక్షించుకోవటమే అంబేద్కర్‌కు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

ప్రగతిశీల కార్మిక సమాఖ్య నివాళి అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రగతిశీల కార్మిక సమాఖ్య నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నల్లచెరువు కమ్యూనిస్టు బొమ్మల సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం నగర కార్యదర్శి ఎన్.పోతురాజు, వివిధ సంఘాల నాయకులు కె.కృష్ణ, కర్రి నాగేశ్వరరావు, సిహెచ్.రాజశేఖర్, వేము సమత తదితరులు పాల్గొన్నారు.



బీమ్ భారత్ ఆధ్వర్యంలో.. :స్థానిక అరండల్‌పేటలోని బీమ్ భారత్ కార్యాలయం నుండి లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకూ సంఘ నాయకులు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ల ప్రకాష్, దళిత, బహుజన సంఘాల ఐక్యవేదిక నాయకులు శిఖ సురేష్, పాటిబండ్ల కోటేశ్వరరావు, సాదు మాల్యాద్రి, బండ్ల కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన ఆధ్వర్యంలో..

ప్రపంచ మేధావి అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక అరండల్‌పేటలోని అవగా హన కార్యాలయంలో సంస్థ సభ్యులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత టెలికం అధికారి సిహెచ్.రామమో హనరావు, తెలుగు పండితులు రాజన్న మాస్టారు, అవగాహన సభ్యులు కె.తిరుమలరావు, ఎన్.సదాశివరావు, ఇ.చంద్రయ్య, కొండా శివరామిరెడ్డి పాల్గొన్నారు.





ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో

ప్రజాశక్తి - ఎఎన్‌యు: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వర్సిటీలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ఉప కులపతి ఆచార్య పి. రాజ శేఖర్, పూలమాలవేసి నివాళి అర్పించారు . కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. కరుణ, అధ్యాపక సంఘం అధ్యక్షుడు డాక్టర్ బట్టు నాగరాజు, సిడిసి డీన్ ప్రొఫెసర్ కే. మధుబాబు, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆశ్చర్య వై అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.